

పేదల గుండె పదిలం

ఎదురుచూపులు

- మంజూరైనా నిర్మాణంకాని మామిడి క్లస్టర్
- 2021లో ఉమ్మడి జిల్లాకు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం
- రూ. 172.3 కోట్ల నిధులు కేటాయింపు
- మూడేళ్లయినా మొదలుకాని పనులు
- స్థానికంగా మార్కెట్ లేక రైతుల ఇక్కట్లు
- మోదీ మూడోసారి ప్రధానికావడంతో రైతుల్లో చిగురిస్తున్న ఆశలు
- ఉమ్మడి జిల్లాలో 57,344 ఎకరాల్లో మామిడి తోటలు



కొల్లాపూర్‌లో సాగు చేసిన మామిడి తోట



కొల్లాపూర్, జూన్ 19: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మామిడి క్లస్టర్ మూడేళ్లుగా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17,284 మంది మామిడి రైతులు 57,344 ఎకరాల్లో మామిడి తోటలు సాగు చేస్తున్నారు. ఏటా 2,29,380 మెట్రిక్ టన్నుల మామిడి దేశ విదేశాలకు ఎగుమతి అవుతోంది. మామిడికి స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులు నిర్ణయించిన ధరకే పంటను అమ్ముకుని అప్పులపాలవుతున్నారు. దాంతో రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన కొల్లాపూర్ మామిడిని ప్రోత్సహించేందుకు 2021లో క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రం రూ.172.3 కోట్లను మంజూరు చేసింది. కానీ నేటికీ పనులే ప్రారంభం కావడం లేదు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినందున క్లస్టర్ నిర్మాణాన్ని చేపడతారని రైతులు ఆశిస్తున్నారు.



కేసరి రకం కాయలు

రైతులకు చేకూరనున్న మేలు


మామిడి క్లస్టర్ ఏర్పాటుతో రైతులకు ఎంతో మేలు చేకూరనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మామిడి నర్సరీలను ఏర్పాటు చేయనున్నారు. మామిడి కాయలు, పండ్లు ఎగుమతి చేసేందుకు ట్రాన్స్‌పోర్టు వాహనాలను సిద్ధం చేస్తారు. మార్కెటింగ్ సర్వీస్‌ను కల్పించనున్నారు. మామిడిని నిల్వ చేసేందుకు కోల్డ్ స్టోరేజీలు నిర్మించనున్నారు. కొనుగోలు, ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. మామిడి ప్యాకింగ్, పల్పింగ్ మార్కెట్‌ను కల్పిస్తారు. తోటల అభివృద్ధితో పాటు మొక్క నాటిన నాటి నుంచి కాయ అయ్యే వరకు రైతులకు సదుపాయాలు కల్పిస్తారు.

2021లో మంజూరు

ఉమ్మడి జిల్లాకు 2021లో మామిడి క్లస్టర్ మంజూరైంది. రూ.172.3 కోట్లు మంజూరు కాగా.. అందులో సబ్సిడీ ద్వారా కేంద్రం 73 కోట్ల 26 లక్షలు చెల్లిస్తుంది. ఏజెన్సీ 98 కోట్ల 77 లక్షలు భరించాల్సి ఉంది. నిర్మాణం తర్వాత ఆ డబ్బులను క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ టెండర్లకు ఎవరూ ముందుకు రాకపోవడంతో క్లస్టర్ ఏర్పాటు పనులు ప్రారంభం కాలేదు. చివరికి హైదరాబాద్‌కు చెందిన ప్రసాద్ సీడ్స్ వారు టెండర్లు చేజిక్కించుకోవడంతో పనులు ప్రారంభమవుతాయని ఎదురు చూసిన రైతులకు నిరాశే మిగిలింది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడంతో మామిడి క్లస్టర్ నిర్మాణ పనులు మొదలవుతాయని రైతులు ఎదురు చూస్తున్నారు.

మూడు విభాగాలుగా నిర్వహణ

ఈ క్లస్టర్‌ను మూడు విభాగాలుగా నిర్వహించనున్నారు. పంటకు ముందు, కాయ తెంపిన తర్వాత, మార్కెటింగ్.. ఇలా నిర్వహిస్తారు. కొల్లాపూర్ మామిడిని ఒక బ్రాండ్‌గా మార్చి, దేశ విదేశాల్లో మార్కెటింగ్ చేసేలా క్లస్టర్ రైతులకు తోడ్పాటును అందించనుంది. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లా మామిడి రుచులు ప్రపంచ వ్యాప్తంగా పరిచయం అవుతాయి.



ప్రసిద్ధి గాంచిన కొల్లాపూర్ బేనిషాన్ మామిడి కాయలు(ఫైల్)

కష్టాలు తీరతాయి



కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మామిడి క్లస్టర్ నిర్మాణం అయితే వచ్చే ఏడాదైనా మామిడి రైతులకు మేలు కలుగుతుంది. లక్షల రూపాయలు పోసి తోటలను సాగు చేస్తుండగా ఒక వైపు తెగుళ్లు, మరో వైపు సరైన గిట్టుబాటు ధర అందక ఏటా నష్టపోతున్నాం. క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఆ కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నాం.

- పి.నాగన్న, మామిడి రైతు, బావాయిపల్లి

గిట్టుబాటు ధర దక్కుతుంది



కుటుంబం మొత్తం కష్టపడి పండించిన మామిడి పంటను విక్రయించేందుకు నానా పాట్లు పడాల్సి వస్తోంది. స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో విక్రయించేందుకు పట్నం పోక తప్పడం లేదు. దళారులు నిర్ణయించిన ధరలకే విక్రయించక తప్పడం లేదు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మామిడి క్లస్టర్ ఏర్పాటైతే మామిడి రైతులకు మంచి రోజులు వస్తాయి. గిట్టుబాటు ధర దక్కుతుంది.

- మల్లయ్య, మామిడి రైతు, తీగలపల్లి



మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రి

- గుండెపోటుకు జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ఇంజక్షన్
- ప్రైవేటు ఆస్పత్రుల్లో దాని ధర రూ.50 వేలు
- ఇప్పటి వరకు 88 మందికి ప్రాణదానం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జూన్ 19: వేల రూపాయల ధర ఉండే గుండెపోటు నియంత్రణ ఇంజక్షన్ మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రిలో అందుబాటులో ఉంది. ఉచితంగా ఇచ్చే ఈ ఇంజక్షన్ ద్వారా జనవరి నుంచి ఇప్పటి వరకు 88 మందికి ప్రాణదానం చేశారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు వినియోగించుకోవాలని ఆస్పత్రి అధికారులు సూచిస్తున్నారు. కానీ అవగాహన లోపం, ప్రాణభయంలో ప్రజలు ప్రైవేటుకు పరుగులు పెడుతున్నారు. ఇదే ఆసరాగా చేసుకొని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నాయి.



పెరుగుతున్న బాధితులు..

ఇటీవలి కాలంలో గుండెపోటు బాధితులు పెరుగుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ దీని బారిన పడుతున్నారు. శారీరకశ్రమ లేకపోవడం, ఊబకాయం, అన్నింటికంటే మానసిక ఒత్తిడి కారణంతో గుండెపోటుకు గురవుతున్నారు.

జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ఇంజక్షన్

గుండెపోటు వచ్చిన వెంటనే ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నారు. ఆ యాజమాన్యాలు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. అయితే ఈ ఇంజక్షన్ ఇచ్చే సౌకర్యం జనరల్ ఆస్పత్రిలో కూడా అందుబాటులో ఉంది. దానిని ఉచితంగానే ఇస్తున్నారు. గత ఏడాది నుంచే ఈ చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి గుండెపోటు బాధితులు ఆస్పత్రికి వస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 88 మందికి ఇంజక్షన్ ఇచ్చారు. వారందరికీ ఆస్పత్రి వైద్యులు పునర్జన్మను ఇచ్చారు. అయితే గుండె నొప్పి వచ్చిన ఆరు నుంచి 12 గంటల్లోపు ఆస్పత్రికి వెళ్తే.. ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుంది.



గుండెపోటుకు ఇచ్చే ఇంజక్షన్

ప్రైవేటులో చికిత్సకు రూ.80 వేల ఖర్చు

జనరల్ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే ఇంజక్షన్ ధర ప్రైవేటు ఆస్పత్రుల్లో రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు ఉంటుంది. అడ్మిషన్ చేసుకొని చికిత్స అందించేందుకు మరో రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇలా ఒక్కో గుండెపోటు బాధితుడికి రూ.80 వేలకు పైబడే ఖర్చు అవుతుంది. చేసేదేమీ లేక యాజమాన్యాలు అడిగినంత ఫీజులు చెల్లిస్తూ, ప్రాణాలు కాపాడుకుంటున్నారు. అంత ధర ఉన్న ఇంజక్షన్‌ను ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా ఇవ్వడంతో ప్రాణాలు కాపాడటంతో పాటు ఆర్థికంగా చితికిపోకుండా చూస్తున్నారు.

24 గంటలు అందుబాటులో..



ఛాతిలో తీవ్రమైన నొప్పి వస్తే బాధితులు ఆరు నుంచి 12 గంటలలోపు ఆస్పత్రికి రావాలి. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే నొప్పి తగ్గుతుంది. అనంతరం వారిని ఉస్మానియా లేదా గాంధీ ఆస్పత్రులకు యాంజోగ్రామ్, స్టంట్ వేసేందుకు రెఫర్ చేస్తాం. ఆస్పత్రిలో ఇంజక్షన్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది. డాక్టర్లు కూడా ఉంటారు. ఈ అవకాశాన్ని పేదలు వినియోగించుకోవాలి.

- డాక్టర్ జీవన్, ఆస్పత్రి సూపరింటెండెంట్

పెరుగుతున్న ఉల్లి ధరలు

- క్వింటాలుకు గరిష్ఠంగా రూ.2900 ధర



దేవరకద్ర మార్కెట్‌కు వచ్చిన ఉల్లి

దేవరకద్ర, జూన్ 19 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉల్లి పంట విక్రయాలు జరిగాయి. బుధవారం మార్కెట్‌లో జరిగిన ఉల్లి బహిరంగ వేలంలో గరిష్ఠంగా క్వింటాల్‌కు రూ.2900, కనిష్ఠంగా రూ.2200 ధర పలికింది. నెలరోజుల నుంచి కొంత పెరుగుతోంది. 104 క్వింటాళ్ల ఉల్లి పంట అమ్మకానికి వచ్చినట్లు మార్కెట్ అధికారి జయశ్రీ తెలిపారు. కొనుగోలుదారులు మార్కెట్‌లో ఉల్లిని కొనుగోలు చేసి బయట ప్రజలకు రూ.50ల నుంచి రూ.60లకు వరకు విక్రయిస్తున్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మిడ్జిల్, జూన్ 19 : మండలంలోని లింబ్యాతండాకు చెందిన హన్మంతు (30) పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు బుధవారం తెలిపారు. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. హన్మంతు ఈనెల 17వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. అంతకు ముందు ఇంట్లో చిన్నపాటి గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన హన్మంతు రాణిపేట గ్రామ శివారులో ఉన్న తన వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతన్ని మంగళవారం రాత్రి సోదరులు గుర్తించారు. ఈ విషయంపై పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. హన్మంతుకు భార్య పద్మ, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

నిరుపయోగం

- అలంపూర్ చౌరస్తాలో రూ.21 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం
- ఆరు నెలల కిందట ప్రారంభం
- సిబ్బందిని కేటాయించక నేటికీ మొదలుకాని వైద్య సేవలు
- మెరుగైన చికిత్స కోసం పక్క రాష్ట్రానికి వెళ్తున్న ప్రజలు
- సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న క్షతగాత్రులు
- రూ.10 లక్షల విలువైన సామగ్రి చోరీ



నిరుపయోగంగా ఉన్న వంద పడకల ఆస్పత్రి

అలంపూర్ చౌరస్తా, జూన్ 19: జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.21 కోట్లతో నిర్మించిన వంద పడకల ఆస్పత్రి నేటికీ వినియోగంలోకి రావడం లేదు. 20 నెలల్లో నిర్మాణం పూర్తయిన ఈ దవాఖానాను గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల ముందు అక్టోబరు ఐదున అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్రహాం ప్రారంభించారు. దాంతో మెరుగైన వైద్యం అందుతుందని అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ఆశపడ్డారు. కానీ వైద్య సేవలను మాత్రం ప్రారంభించ లేదు.

నెరవేరని లక్ష్యం

ఉమ్మడి రాష్ట్రంలో అలంపూర్ ప్రజలు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్పత్రికి వెళ్లేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇక్కడి నుంచి వెళ్లిన రోగులను అక్కడి ప్రభుత్వ వైద్యులు సరిగా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దాంతో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని, జాతీయ రహదారిపై ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు వెంటనే వైద్యం అంది ప్రాణాలు నిలుస్తాయని భావించారు. కానీ ఆస్పత్రి అందుబాటులోకి రావడం లేదు. నేటికీ అలంపూర్ ప్రజలు కాన్పుల కోసం కర్నూలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నారు.



అమలుకాని మంత్రి హామీ

నాలుగు నెలల క్రితం వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులతో కలిసి ఆస్పత్రిని పరిశీలించారు. త్వరలో సిబ్బందిని కేటాయించి, వినియోగంలోకి తెస్తామని హామి ఇచ్చారు. కానీ నాలుగు నెలలైనా ఎలాంటి పురోగతి లేదు.

ఈ నెలాఖరుకు వినియోగంలోకి తెస్తాం

వంద పడకల ఆస్పత్రిని ఈనెల ఖరుకు వినియోగంలోకి తెస్తాం. ఈ మేరకు కమిషనర్ నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయి. అందుకు ఆవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రతిపాదనలు పంపించాం. చోరీకి గురైన సామగ్రి ఏర్పాటుకు అవసరమైన నిధులకు కుడా ప్రతిపాదనలు పంపాం. ఆక్సిజన్ పైపులు చోరీకి గురైనా, సిలిండర్ల ద్వారా రోగికి వైద్యం అందించొచ్చు.

- ఇన్‌చార్జి డాక్టర్ సయ్యద్‌బాష



ఆస్పత్రిలో వృథాగా ఉన్న సామగ్రి

సామగ్రి అపహరణ

ఆస్పతి ప్రారంభం అయ్యాక అవసరమైన సామగ్రి కొన్ని వారాల్లోనే వచ్చింది. 100 బెడ్‌షీట్లు, ఆక్సిజన్ పరికరాలు, సెలైన్ బాటిల్ స్టాండ్స్, టేబుళ్లు, ఈజీసీ, సీటీజీ, ఆల్ట్రాసౌండ్ పరికరాలు, ఎక్స్‌రే, ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన సామగ్రి వచ్చాయి. కానీ నెలలు గడిచిపోతున్నా సిబ్బందిని నియమించకపోవడంతో వినియోగంలోకి రావడం లేదు. ఆస్పత్రి పరిసరాల్లో జనవాసాలు లేకపోవడంతో దొంగలు కిటికీల గ్రిల్స్ తొలగించి, రూ.10 లక్షల విలువైన సామగ్రిని దొంగిలించారని తెలుస్తోంది. ఆక్సిజన్ సరఫరా చేసే రాగి పైపులు, నీటి కొళాయిలు, టాయిలెట్ సామగ్రి, విద్యుత్ వైర్లు, లైట్స్ తదితరాలు ఎత్తుకెళ్లారు. ఈ విషయమై ఆస్పత్రి ఇన్‌చార్జి డాక్టర్ సయ్యద్‌బాషా ఉండవల్లి పోలీసులకు నాలుగు నెలల క్రితం ఫిర్యాదు చేశారు. నాటి నుంచి జిల్లా వైద్యాధికారులు ఆస్పత్రి వద్ద నలుగురు సెక్యూరిటీ గార్డులను నియమించారు.

ఎంతమంది సిబ్బంది కావాలంటే..

ఆస్పత్రిని వినియోగంలోకి తేవాలంటే డాక్టర్లు గైనకాలజిస్టులు ఐదు గురు, ఫిజీషియన్లు ఇద్దరు, చిన్నపిల్లల డాక్టర్లు ఐదు గురు, ఎంబీబీఎస్ వైద్యులు ఆరుగురు, ప్రీడియాట్రిక్ డాక్టర్లు అవసరం. అదే విధంగా శానిటేషన్ సిబ్బంది 30 మంది, సిస్టర్లు 15 మంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్‌రే సిబ్బంది, ఎంఎన్‌వోస్, ఎఫ్ఎన్‌వోలు ముగ్గురేసి చొప్పున కావాలి. సిబ్బందితోపాటు చోరీకి గురైన సామాగ్రి ఏర్పాటుకు రూ.పది లక్షల నిధులు అవసరమని అధికారులు తేల్చారు.

లారీ, ద్విచక్రవాహనం ఢీకొని..

మహిళ మృతి



మమత(ఫైల్)

మక్తల్, జూన్ 19 : లారీ, ద్విచక్ర వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మక్తల్ మండలం అనుగొండ గ్రామానికి చెందిన మమత (43) తన భర్త సంజీవ్‌తో కలిసి సరకులు కొనుగోలు చేసేందుకు మక్తల్‌కు వచ్చారు. అనంతరం తిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ముందు వెనకి నుంచి వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి మమతపై దూసుకుపోయింది. ఈ సంఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందగా సంజీవ్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. కాగా సంజీవ్ మొదటి భార్య మృతి చెందగా పదేళ్ల క్రితం మమతను వివాహం చేసుకున్నాడు. వీరికి ఎనిమిదేళ్ల కుమార్తె ఉంది. మొదటి భార్యకు ఓ కుమారుడు ఉన్నాడు. ఈ సంఘటనపై మొదటి భార్య కుమారుడు దత్తు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు.

చెట్ల పొదల్లో మృత శిశువు




ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రామేశ్వర్, ఏఎస్ఐ చంద్రయ్య

నాగర్‌కర్నూల్ క్రైం, జూన్ 19: చెట్ల పొదల్లో మృతి చెందిన ఆడ శిశువు కన్పించింది. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూల్ రోడ్డులో చోటు చేసుకున్నట్లు ఏఎస్ఐ చంద్రయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... గొర్రెల కాపరి కాటమోని చెన్నమ్మ గొర్రెలను మేపుకుంటుండగా జిల్లా కేంద్రంలోని నాగనూల్ రోడ్డులో గల శ్మశానవాటిక సమీపంలో ఉన్న వెంచర్‌లోని చెట్ల పొదల్లో బ్యాగు కన్పించడంతో పరిశీలించింది. ఆ బ్యాగులో మృతి చెందిన శిశువు ఉండడంతో పోలీసులకు సమాచారం అందించింది. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ రామేశ్వర్ పరిశీలించాడు. శిశువు మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనపై ఎస్ఐ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.















ఇసుక తరలింపునకు అనుమతివ్వండి

- తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి

మూసాపేట (భూత్పూర్), జూన్ 19 : మండలంలో ప్రసిద్ధమైన శ్రీరామలింగే శ్వరస్వామి ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణానికి ఇసుకకు అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్ బ్రహ్మం గౌడ్‌కు పలువురు కాంగ్రెస్‌నాయకులు వినతిపత్రం అందజేశారు. దాతల సహాయంతో నిర్మించాలని నిర్ణయించామని, ఈ రహదారి నిర్మాణం కోసం ఇసుకకు అనుమతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీసీ సభ్యుడు జి.రామన్‌గౌడ్, బాలనర్సింహులు, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, నా యకులు తిరుపతయ్య, నరేందర్, రాజేశ్‌గౌడ్, మహేందర్, కృష్ణ, గోవర్ధన్‌తో పాటు మూసాపేట, సంకలమద్ది, వేముల, తుంకినీపూర్ గ్రామ భక్తులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

వంగూరు, జూన్ 19 : నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని డిండిచింతపల్లి వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. వాటిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలిచారు. వాటిపై విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భూత్పూర్, జూన్ 19 : అతివేగంగా వెళుతున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి బోల్తా పడటంతో ఓ వ్యక్తి మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం గుడిసెబండ గ్రామానికి చెందిన దొడ్డిపల్లి వెంకటరామయ్య(40) లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మండలంలోని అమిస్తాపూర్‌లో ఉన్న నావెల్‌టెక్ కంపెనీకి మంగళవారం లారీలో దాణాలోడ్ తీసుకువచ్చాడు. అనంతరం తనతో పాటు వచ్చిన మరో డ్రైవర్ సిద్దిరామయ్యను కంపెనీకి చెందిన మోటార్ సైకిల్ తీసుకుని భూత్పూర్‌కు వెళ్లి అక్కడ భోజనం చేశారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో వెంకటరామయ్య మోటార్ సైకిల్‌పై తిరిగి అమిస్తాపూర్‌లోని కంపెనీకి బయలుదేరాడు. అమిస్తాపూ ర్ సాక్షిగణపతి దేవాలయం దగ్గర వెంకటరామయ్య వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన వీరిని జనరల్ ఆసుపత్రికి తరలించగా బుధవారం చికిత్సపొందుతూ వెంకటరామయ్య మరణించాడు. మృతుడి బావమరిది బీరగాళ్లనాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

భూత్పూర్, జూన్ 19 : కడుపునొప్పి తాళలేక పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆటోడ్రైవర్ చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మండలంలోని పోతులమడుగుకు చెందిన బాబుమియా(52) ఆటోడ్రైవర్‌గా పని చేసేవాడు. కొంతకాలంగా కడుపునొప్పితో ఆసుపత్రికి చూయించుకున్నాడు. తరచూ కడుపునొప్పితో బాధపడేవాడు. ఈ క్రమంలోనే ఈనెల ఏడున పురుగుల మందుతాగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతుడి భార్య సర్దార్‌బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పీర్ల పండుగకు గుర్తింపునివ్వాలి

- పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయకులు



ఐక్యతను చాటుతున్న నాయకులు

పాలమూరు, జూన్ 19 : తెలంగాణ రాష్ట్రంలో పీర్ల పండుగను తెలంగాణ సాంస్కృతిక పండుగల జాబితాలో చేర్చాలని పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయ కులు రహీం, జి.గట్టన్న డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎఫ్‌టీయూ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామ గ్రామాన మొహర్రంను పీర్ల పండుగ పేరుతో కుల, మతాలకు అతీతంగా నిర్వహించుకోవటం ఆనవాయితీగా వస్తోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పీర్ల పండు గకు పునర్జీవం పోస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం.డి. సమీర్, అశోక్‌గౌడ్, ఎం.డి. మౌలానా, అనుమప్ప, బాబురావు, ఎడ్ల భాస్కర్, డి.నరసిం హులు, రఘు, మహిపాల్, నరేష్, మౌలాలి పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

చిన్నంబావి జూన్ 19 : ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో బుధవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయమ్మ అనే మహిళ పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వెళ్లే బస్సులో స్వగ్రామానికి వచ్చింది. బస్సు దిగి ముందు నుంచి రోడ్డు దాటుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో ముందుకు నడిపాడు. దాంతో బస్సు మహిళను ఢీకొనడంతో ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. రక్తపు గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.







బస్సు సౌకర్యం లేని వంగూరు

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామీణులు, విద్యార్థులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

వంగూరు, జూన్ 19: ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపులేని మూలంగా వంగూరుకు అసలు ఆర్టీసీ బస్సే వెళ్లడం లేదు. ఇక మండలానికి రవాణా సౌకర్యం మరింతగా మెరుగుపడుతుందని అనుకున్న ప్రజలకు నిరాశే మిగిలింది. మండల కేంద్రానికి బస్సు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఆర్టీసీ అధికారులు కలెక్షన్ వస్తలేదనే సాకుతో గత పదిహేను రోజులుగా బస్సులను రద్దు చేయడంతో పల్లె వాసులకు ఆటోలే దిక్కయ్యాయి. వంగూరుతో పాటు ఇప్పటికీ కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. దీంతో మహాలక్ష్మి పథకాన్ని ఆయా గ్రామాల మహిళలు, యువతులు, విద్యార్థినులు వినియోగించుకోలేని పరిస్థితి.

ఆటోలే దిక్కు...

వంగూరుతో పాటు మండలంలోని కొన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు వెళ్లడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు ఆటోలే దిక్కుగా మారాయి. ఇదే అదునుగా భావించి ఆటోలు ఇతర వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో పాటు అందిన కాడికి దుండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కోవిడ్ కంటే ముందు చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. కరోనా అనంతరం నష్టాల సాకుతో బస్సులను రద్దు చేశారు. కల్వకుర్తి నుంచి వయా వంగూరు మీదుగా ఉమ్మాపూర్-డిండి బస్సు ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ఇట్టి బస్సును ఆర్టీసీ అధికారులు పూర్తిగా రద్దు చేశారు.


నడిచి వెళ్తున్న విద్యార్థినులు


ఆటోలో కిక్కిరిసి వెళ్తున్న మహిళలు

బస్సు సౌకర్యం లేని గ్రామాలు

వంగూరుతో పాటు సర్వారెడ్డిపల్లి, నర్సంపల్లి, కోనేటిపూర్, వెంకటాపూర్, మాచినేనిపల్లి, తుమ్మలపల్లి, ఉల్లంపల్లి, వెల్మలపల్లి, చాకలిగుడిసెలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. దీంతో గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామాలకు బస్సును నడపవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిత్యం నడిచి వెళ్తున్నాం



వంగూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. మా గ్రామానికి బస్సు రద్దు చేయడంతో నిత్యం నడుచుకుంటూ 3 కిలోమీటర్లు వంగూరుకు స్కూల్‌కు వెళ్తున్నాం. తిరిగి సాయంత్రం ఇంటికి కాలినడకన చేరుకునే సరికి చీకటి పడుతోంది. బస్సును మళ్లీ నడిపిస్తే బాగుంటుంది.

- భువనేశ్వరి, విద్యార్థిని, వెంకటాపూర్

బస్సులను వేయిస్తాం..

రద్దు చేసిన డిండి-ఉమ్మాపూర్ బస్సును పునరుద్ధరిస్తాం. పాఠశాలలు పునప్రారంభం అయిన దృష్ట్యా బస్సును త్వరగానే నడిపిస్తాం. సెలవుల్లో ఎవ్వరూ ఎక్కడం లేదని బస్సును రద్దు చేశాం. మండల కేంద్రం మీదుగా బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటాం.

- శ్వేత, సీఐ, ఆర్టీసీ డిపో, కల్వకుర్తి

రోగి బంధువుపై దాడికి యత్నించిన వైద్యుడు

- అడ్డుకొని వేడుకున్న రోగి, కుటుంబ సభ్యులు
- సోషల్ మీడియాలో వీడియో వైరల్

గద్వాల క్రైం, జూన్ 19 : వైద్యం కోసం వచ్చిన రోగి కుటుంబ సభ్యుడిపై వైద్యుడు దాడికి యత్నించాడు. దీనికి సంబంధించిన వీడియో మీడియాలో వైరల్ అయ్యింది. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలనీకి చెందిన ఓ మహిళ వైద్యం కోసం మంగళవారం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చారు. ఆమెకు వైద్యుడు సకాలంలో వైద్యం అందించకపోవడంతో ఆమె వెంట వచ్చిన వారిలో ఒకరు వైద్యుడిని ప్రశ్నించారు. ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే వైద్యం చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ వైద్యుడు అతడిపై పక్కనే ఉన్న కుక్క బొమ్మతో దాడికి యత్నించాడు. దీంతో రోగి వెంట కుటుంబ సభ్యులు అతడిని వదిలి వేయాలంటూ వేడుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఆన్‌లైన్లో వైరల్‌గా మారింది. ఈ విషయంపై సదరు వైద్యుడిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు ఊరుకుంటారని బదులిచ్చారు. అయితే ఈ విషయంపై ఇరువురి మధ్య రాజీ కుదిరినట్లు సమాచారం.

ఉప్పునుంతలలో రోగిపై దురుసు ప్రవర్తన

ఉప్పునుంతల: నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం కంసానిపల్లి గ్రామానికి చెందిన కీమర్ల నారమ్మ వారి బంధువు అనంతమ్మను ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యం చేయకుండా తాత్కాలిక వైద్య సిబ్బంది వరమ్మ దురుసుగా ప్రవర్తించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా సమన్వకర్త రమేష్‌చంద్ర దురుసుగా ప్రవర్తించిన వరమ్మకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని మెడికల్ ఆఫీసర్‌కు సూచించినట్లు వైద్యాధికారి తెలిపారు. మొదటిసారి కావడంతో షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగిందని, మళ్లీ పునరావృతమైతే ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని ఆయన హెచ్చరించినట్లు తెలిపారు.

జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

జడ్చర్ల, జూన్ 19 : జడ్చర్ల మండలం గొల్లపల్లి సమీపంలోని జిన్నింగ్ మిల్లులో బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పులు వచ్చి పత్తిపై పడడంతో మంటలు రేగాయి. సంఘటన స్థలానికి జడ్చర్ల అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్‌ఇంజన్‌తో చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా ఈ సంఘటనలో సుమారు రూ. 4.50లక్షల విలువగల ఆస్తినష్టం వాటిల్లిందని అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


కృష్ణ(ఫైల్)

తిమ్మాజిపేట, జూన్ 19 : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల పరిధిలోని రాళ్లచెరువుతండాకు చెందిన కేతావత్ కృష్ణ(45) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన కృష్ణను వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సత్రి, కుమార్తె, కుమారుడు ఉన్నారన్నారు.

వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

జడ్చర్ల, జూన్ 19 : జడ్చర్ల మండలం పెద్దఆదిరాల గ్రామానికి చెందిన దొబ్బల శివరాములు కనిపించడం లేదంటూ అతని కుమార్తె నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. ఈ నెల 17న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి, నిద్రించారని, మధ్యరాత్రి మూడు గంటల సమయంలో కుటుంబ సభ్యులు చూడగా కనిపించలేదని, శివకుమార్ ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారని తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ


దుకాణాలలో వివరాలు సేకరిస్తున్న వ్యవసాయశాఖ అధికారి

భూత్పూర్, జూన్ 19 : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ కేంద్రంతో పాటు పలు షాపులను తనిఖీ చేసి ఎరువుల నిలువలను పరిశీలించారు. యూరియా, డీఏపీ ఇతర ఎరువుల రికార్డులను పరిశీలించి ఆధార్ నమోదు ద్వారానే రైతులకు ఎరువులు ఇవ్వాలని సూచించారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజన్‌లో రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో సీఈవో రత్నయ్య, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

తవ్వకాల్లో బయటపడిన అమ్మవారి విగ్రహం

- అడివేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్ఠ

రాజోలి, జూన్ 19 : జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్ర సమీపంలోని తుంగభద్ర నదీ తీరంలో ఫైబర్ నెట్ కేబుల్ లైన్ కోసం తవ్వకాలు నిర్వహిస్తుండగా అమ్మవారి విగ్రహం బయటపడింది. గమనించిన ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ విగ్రహాన్ని తీసి పక్కన పెట్టారు. విషయం తెలిసిన గ్రామస్థులు, యువకులు ఆ విగ్రహాన్ని గ్రామంలోని భ్రమరాంబికా అడివేశ్వర స్వామి ఆలయ సమీపంలోని నాగప్ప వద్ద ప్రతిష్ఠించి పూజలు చేశారు.


అడివేశ్వర స్వామి ఆలయ నాగప్ప కట్టపై విగ్రహాన్ని ప్రతిష్ఠించిన యువకులు


బయటపడ్డ అమ్మవారి రాతి విగ్రహం

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు


బోల్తాపడిన ఆటోను ఎత్తుతున్న స్థానికులు

మానవపాడు, జూన్ 19 : జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మహబూబ్ బాషా, షేక్షావలి, సుంకన్న బాబులు ద్విచక్రవాహనంపై మానవపాడు నుంచి జల్లాపురం స్టేజీ వైపు వెళ్తుండగా క్రాస్ రోడ్డు సమీపంలో డివైడర్‌ను ఢీకొని కిందపడ్డారు. ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని స్థానికులు మానవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఆటో బోల్తా

అయిజ: జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డోన్ పట్టణం నుంచి మల్దకల్ మండల కేంద్రానికి ఇనుప రేకులు, పైపుల లోడ్‌తో వస్తున్న ఆటో వెంకటాపూర్ వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

కొత్తకోటలో చైన్ స్నాచింగ్

కొత్తకోట, జూన్ 19 : వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో చైన్ స్నాచింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు పాలెం గ్రామ శివారు జాతీయ రహదారిపై హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్ద పెద్దమందడి మండల మద్దిగట్ల గ్రామానికి చెందిన కొత్తకాపు శ్రీదేవి స్మాల్ టీ హోటల్ నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి టీ తాగాడు. టీ బిల్లు చెల్లించిన వెంటనే శ్రీదేవి మెడలో ఉన్న 3.5 తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకోని రహదారి వెంట ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మొరాయిస్తున్న మోటార్లు

- మరమ్మతుల పేరుతో కాలయాపన
- 35 గ్రామాలకు తప్పని తిప్పలు

గోపాల్‌పేట, జూన్ 19: మండల కేంద్రంలో రామన్‌పాడ్ ప్రధాన పంప్‌హౌస్‌లో రెండు మోటార్లు మొరాయిస్తుండటంతో గ్రామాలకు తాగునీటి తిప్పలు తప్పడం లేదు. తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం ప్రాజెక్ట్ వెనుకాల ఉన్న రా నీళ్లను తీసుకోని గుడిపల్లి మీదగా గోపాల్‌పేటలో ఉన్న రామన్‌పాడ్ ప్రధాన పంప్‌హౌస్‌కు తరలిస్తారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లను రేవల్లి, గోపాల్‌పేట, వనపర్తి మండలాల పరిధిలోని గ్రామాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు సరఫరా చేస్తారు. పంప్‌హౌస్‌లో రెండు మోటార్లు రెగ్యులర్‌గా పని చేస్తుంటాయి. ఒక మోటారును స్టాండ్‌బైగా ఉచ్చారు. మొత్తం 55 గ్రామాలకు తాగునీరు అందిస్తుంది. అయితే, నెలరోజుగా రెండు మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. స్టాండ్‌బైగా ఉంచిన మోటారుతో పనిని జరుపుతున్నారు. 30 రోజుల వ్యవధిలో రెండు మోటార్లను ఐదుసార్లు మరమ్మతు చేయించినా ప్రయోజనం లేకుండా పోయింది. దాంతో గోపాల్‌పేట, రేవల్లి, వనపర్తి మండలం పరిధిలోని దాదాపు 35 గ్రామాల ప్రజలకు తాగునీరు తిప్పలు తప్పడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు మరమ్మతుల పేరుతో కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తరుచూ రిపేరు అయ్యే పంపులను బింగించి అధికారులే ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. మిషన్ భగీరథ జిల్లా అధికారులు స్పందించి పంపులు మరమ్మతులు త్వరగా పూర్తి చేసి తాగునీరుకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


రామన్‌పాడు పంప్‌హౌస్

నీళ్లు రావడం లేదు

గ్రామంలో తాగునీరు రెండు మూడు రోజులకి ఒక సారి వస్తుంది. గ్రామ వాటర్‌మ్యాన్ అడుగుతే పంప్‌హౌస్‌లో మోటార్లు చెడిపోయినట్లు చెబుతున్నారు. నెలలో ఐదుసార్లు మోటార్లు రిపేరు అవుతాయా? తాగునీటికి ఇబ్బంది కలుగకుండా చూడాలి.

- సుగుణమ్మ, గోపాల్‌పేట

పంపు మరమ్మతులు పూర్తి చేశాం

మోటార్లు రిపేరు కావడంతో స్టాండ్‌బై ఉన్న వాటిపై ఒత్తిడి పడింది. దాంతో కొంత వరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మోటార్లు మరమ్మతులు చేయించినా మళ్లీ మొరాయిస్తున్నాయి. ఈసారి జడ్చర్లలో మరమ్మతులు చేయించాం. అన్ని గ్రామాలకు పూర్తిగా నీటిని అందిస్తాం. ఇకపై ప్రజలకు ఇబ్బంది రాకుండా చేస్తాం.

- మొగులయ్య, ఏఈ (మిషన్‌భగీరథ)

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



పట్టణంలోని శివాజీ కూడలిలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన విశ్వహిందూ పరిషత్ సభ్యులు

కల్వకుర్తిటౌన్, జూన్ 19 : పట్టణంలోని శివాజీ కూడలిలో బుధవారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడారు. ఛత్రప తి శివాజీ రాజ్యంలో అన్ని మతాలవారికి ఉన్న ఆదరణ గురించి తెలిపారు. ఆయన విచ్ఛిన్నమైన హిందూవులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చారని వారు వివరిం చారు. అనంతరం శివాజీ కూడలిలో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అ ర్పించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు శేఖర్‌రెడ్డి, రాంప్రసాద్, వివేకానంద, మహేశ్వర్, ప్రవీణ్, గోవింద్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా, వినతి



ఎంపీడీవో వెంకట్రాములుకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

కల్వకుర్తి, జూన్ 19 : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లిం చాలని, పర్మినెంట్ చేసి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు హాజరై మద్దతు ప్రక టించారు. పంచాయతీ కార్మికులకు నెలకు 26వేల వేతనం చెల్లించాలని గ్రామాల్లో మల్టీపర్పస్ విధానం వల్ల ముగ్గురు జీతం ఐదుమంది పంచుకుంటున్నారని పే ర్కొన్నారు. మూడు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో వెంకట్రాములుకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మహేష్, కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు మైసమ్మ, అర్జున్, సహాయ కార్యదర్శి మల్లేష్, నాయకులు కృష్ణయ్య, వెంకటమ్మ, బాలయ్య, పరుశరాములు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బచ్చయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా చిత్తరంజన్‌దాస్ జన్మదిన వేడుకలు



మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ సర్పంచి ఆనంద్‌కుమార్, ఇతర నాయకులు

కల్వకుర్తిటౌన్, జూన్ 19: మాజీ మంత్రి చిత్తరంజన్ జన్మదిన వేడుకలు బుధ వారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచి ఆనంద్‌కుమార్ ఇతర నాయకులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌పైనే పోటీ చేసి గెలుపొం దిన నాయకుడని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతోగానో కృషిచేసిన నాయకుడని వారు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం చిత్తరంజన్ దాస్‌కు శాలువా పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిజయాజే శారు. కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాలశ్రీనివాస్‌రెడ్డి, భరత్‌రెడ్డి, ఇతరనాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూపల్లిలో ఘనంగా కోట మైసమ్మ బోనాలు

చారకొండ, జూన్ 19: మండల పరిధిలోని జూపల్లిలో కోటమైసమ్మ తల్లి బోనాలను బుధవారం గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనం కుండలను అలంకరించి నెత్తిన పెట్టుకొని బ్యాండు మేళాల నడుమ నృత్యాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేసి కోట మైసమ్మతల్లి దేవాలయం వద్దకు వెళ్లి ఆలయం చుట్టూ తిరిగి అమ్మ వారికి నైవే ద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, వెల్దండ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, నాయకులు ముస్తఫముజ్జుబాయి, బాలెమి య, జగపతి, బాల్‌రాజు, బిక్షపతి, శ్రీనివాస్‌గౌడ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

పెద్దకొత్తపల్లి, జూన్ 19 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చక్క గా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ అన్నా రు. మండల పరిధిలోని వెన్నచెర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకా లు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులను ఎంపీపీ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు కలిసికట్టుగా ఉంటూ విద్యార్థులకు మంచి బోధన అందించి వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయా లని ఆయన కోరారు. ఎంపీటీసీ రవికుమార్, నాయకులు బైరాముడు, కర్నెయా దవ్, సురేష్‌గౌడ్, ఎం.శంకర్, మల్లేష్, తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్‌గా రవిరాథోడ్ నియామకం



కల్వకుర్తిటౌన్, జూన్ 19 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేవైఎం కో కన్వీనర్‌గా తనను నియమిం చినట్లు రవిరాథోడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రవిరాథోడ్ కార్యకర్త స్థాయినుంచి కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ మీడియా కన్వీనర్‌గా మూడు పర్యాయాలు, తెలంగాణ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా పని చేశారు. నాపై నమ్మకం ఉంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్‌గా నిమించేందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, రంగారెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ నాయకులుకుల రవి రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు.

సికిల్‌సెల్ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

మన్ననూర్, జూన్ 19: ప్రపంచ సికిల్‌సెల్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్రాబాద్ మన్ననూరులోని పీటీజీ గురుకుల పాఠశాల విద్యార్థులు మద్దిమడుగు రహదారి నుంచి శ్రీశైలం హైదరాబాద్ రహదారిపై గల అంబేడ్కర్ కూడలి వరకు బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీటీజీ ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి మాట్లాడుతూ.. రక్తహీనత, పౌష్టికాహార లోపం వలన సికిల్‌సెల్ వ్యాధి ప్రబలేందుకు ఆస్కారం ఉంటుందని, వ్యాధి ప్రబలకముందే తగిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి నిర్మూలించవచ్చునని అన్నారు. ప్రభుత్వం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించి సికిల్‌సెల్ వ్యాధిని గుర్తించి అట్టి వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. మన్ననూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, ఆయుష్ డాక్టర్ పానుగంటి జాన్సన్ , పీటీజీ గురుకులం సిబ్బంది గీత, రాజేశ్వరి, హుసేనమ్మ, మహేష్, శ్రీనివాస్ , మదన్‌మోహన్ , రాజు, ప్రసంగి పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కల్వకుర్తి: ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతీ ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించేలా ప్రజ లకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఎస్.వెంకట్రాములు కోరా రు. కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశ కార్యకర్తలతో కలిసి రక్తహీనతపై జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మా ట్లాడారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని రక్తహీనత ఉంటే కావాల్సిన పోషకాహారం తీసుకోవాలన్నారు.

పట్టుజారితే అంతే..

- కరువైన బస్సులు.. సామర్థ్యానికి మించి ఆటోల్లో ప్రయాణం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పెద్దకొత్తపల్లి, జూన్ 19 : మా ఊరికి బస్సులు సరి గ్గా లేవు.. ఇబ్బందులు పడుతున్నాం.. అధికారులకు ప దేపదే చెప్పిచెప్పి విసిగిపోయాం... అంటూ ప్రజలు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దకొత్తపల్లి మండలంలోని కొన్ని గ్రామాలు, తండాల ప్రజలు పరిస్థితి అయితే చెప్పాల్సినవసరమే లేదు. కోట్ల రూపాయలు వెచ్చించి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చారు. బస్సుల గురించి ఆలోచించిన అధికారి, ప్రజాప్రతినిధి లేదు. పెద్దకొత్తపల్లి మండలంలోని జొన్నలబొగుడ, దేదినేనిపల్లి, బాచారం, కొత్తయాపట్ల, దేవినేనిపల్లితండా, పెరుమాళ్లపల్లి, లక్ష్మా పూర్, చంద్రబండతండా, తీర్నాంపల్లి, వేడుకరావుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు మైళ్ల దూరంలో కాలినడకన నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఏ ర్పడింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆటో, జీ పులను ఆశ్రయిస్తుండగా సామర్థ్యానికి మించి ప్రయా ణికులకు చేరవేస్తుండడంతో ప్రమాదాలకు గురవు తున్నారు. అలాగే ప్రతి మంగళశారం పెద్దకొత్తపల్లిలో జరిగే సంతకు వివిధ గ్రామాల నుంచి ఆటో జీపుల్లో కెపాసిటీ మించి ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. అనుకోకుండా ఏదైనా సంఘటన జరిగినా ప్రైవేట్ వాహనాల ప్రయాణం చేసే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నా యి. ఎన్నికల ముందు రాజకీయ పార్టీల నాయకులు ప్రతీ పల్లెకు రోడ్డు రవాణా సౌకర్యం కల్పిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ఇచ్చిన హామీలు మాత్రం నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ప్రభుత్వాలు ప్రతీ మారుమూల పల్లెకు రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో కోట్ల రూపాయలు వెచ్చించి మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తున్నారు. అందుకనుగుణంగా సమయానికి ఆ రూట్లలో ఆపేసి బస్సులు నడపడం లేదు.

దీంతో ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రతీ పల్లెకు సమయం ప్రకారం ఆర్టీసీ బస్సులు నడిచేలా కృషి చేయాలని ఆయా గ్రా మాల తండాల వాసులు కోరుతున్నారు.



:పెద్దకొత్తపల్లిలో సామర్థ్యానికి మించి ఆటోలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు

● బస్సు రాక ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో మైళ్ల దూరం కాలినడకన నడిచి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. గత్యంత రం లేని పరిస్థితుల్లో ప్రై వేట్ ఆటోల్లో ప్రయాణం చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నాం. మా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మా గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలి.

- కల్మూరి కృష్ణ, దేదినేనిపల్లి

పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్‌లో పెం డింగ్ భూ సమస్యలను రానున్న పదిరోజుల్లో పరిష్కరిం చాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అ దనపు కలెక్టర్ కే.సీతారామారావుతో కలిసి ఆర్డీవోలు, త హసీల్దార్లతో ధరణి పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యుల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆ యా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధిలోపు అన్నింటినీ పరిష్కరించా లని స్పష్టమైన గడువు విధించారు. తను ప్రతిరోజు ధర ణి దరఖాస్తుల పరిష్కారంపై పర్యవేక్షణ ఉంటుంద న్నారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి పొర పాట్లకు తావివ్వకుండా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నా రు. అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న మండలాల అ ధికారులు ప్రత్యేకంగా దృష్టి సా రించి పూర్తి చేయాలన్నారు. మం డలాల వారీగా ఉన్న పెండింగ్ ద రఖాస్తుల వివరాలను తహసీల్దార్ల ను అడిగి తెలుసుకున్నారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం త ను ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వ హిస్తానని తెలిపారు. సంబంధిత మండలాల తహసీల్దార్లతో ఆర్డీవోలు రోజు పర్యవేక్షణ చేసి ధరణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారమయ్యే లా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశిం చారు. అదేవిధంగా తమ మండలాల పరిధిలో ఉన్న మిల్లులను తహసీల్దార్లు సందర్శించి ఆయా మిల్లులకు కేటాయించిన వరి వివరాలతోపాటు ప్రస్తుతం మిల్లులో ఉన్న స్టాక్ ఎంత ఉంది ఇప్పటి వరకు సీఎంఆర్‌కు అం దించిన రోజువారి బియ్యం వివరాలను తనకు తెలి యజేయాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్ర జా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణిలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరిం చాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు నాగరాజు, శ్రీనివాసులు, మాధవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు జాకీర్‌అలీ, శ్రీనివాసులు, కార్తీక్‌కు మార్, ఈడీఎం నరేష్, ధరణి సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

గత పాలకుల నిర్లక్ష్యంతో తాగునీటి వ్యవస్థ అధ్వానం

- వార్డుల్లో పర్యటించిన మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య

కొల్లాపూర్, జూన్ 19 : గత పాలకుల నిర్లక్ష్యంతో కొ ల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో తా గునీటి వ్యవస్థ అధ్వానంగా తయారైందని, వెంటనే వాటన్నింటిని సరి చేయాలని మునిసిపల్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించాలని, మిషన్ భగీరథ పథకం అధికారులను మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య కోరారు. బుధవారం కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలో ని 5, 7, 8, 9వార్డుల్లో క్షేత్ర స్థాయిలో తాగునీటి సమస్య లను గుర్తించేందుకు మిషన్ భగీరథ ప్రాజెక్టు డీఈ శ్రీని వాస్‌రెడ్డి, ఏఈ షబ్బీర్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి చైర్‌పర్సన్ సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో అధికారం చేపట్టిన పాలకులు ఏనాడూ ప్రజల సమ స్యలపై దృష్టి సారించలేదని, వార్డు ల్లో తాగునీటి సమస్యలు కన్పిస్తు న్నా పట్టించుకోలేదని, డ్రైనేజీ వ్య వస్థ అధ్వానంగా ఉన్నా స్పందించ లేదని ఆమె ధ్వజమెత్తారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల ప్రజలకు మిషన్‌భగీ రథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వెల్ల డించారు. గుర్తించిన సమస్యలను త్వరలోనే పూర్తి చే యాలని అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే మంత్రి జూ పల్లికి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆమె హె చ్చరించారు. ఆమెతో పాటు మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్ మహెమూదాబేగం, మునిసిపల్ కౌన్సిలర్లు బరిగెల రా ముడుయాదవ్, బరిగెల లక్ష్మీ, ఎండి.నయీమ్, కాంగ్రెస్ నేతలు ఖాదర్‌పాష, రెడ్డి సత్యం, వేణుగోపాల్, చాంద్ పాష, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ పట్టణంలో సమస్యలను గుర్తించి అధికారులకు చూపుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య

కిటకిటలాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి

- కొనసాగుతున్న సర్జికల్ క్యాంపు

అచ్చంపేట, జూన్ 19: అచ్చంపేట ప్రభుత్వ ఏరి యా ఆసుపత్రిలో గత 15 రోజులుగా అచ్చంపేట ని యోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వై ద్యసేవలతో పాటు 24 రకాల శస్త్రచికిత్సలు అందుతున్నాయి. ఇప్పటికే 350 మందికి ఆపరేషన్లు వి జయవంతంగా పూర్తి చేశారు. ఈ నెల 5న ప్రారంభమై న మెగా వైద్య శిబిరం ఇంకా కొనసాగుతున్నది. వివిధ సమస్యలతో బాధపడుతున్నవారు 1230 మంది ఆన్‌లై న్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో రోజు 300 నుంచి 400కు పైగా ఓపి కొన సాగుతున్నది.

అచ్చపేట నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు శస్త్ర చికిత్సలకు రావ డంతో ఆసుపత్రి ప్రాంగణం రోగులతో కిటకిటలాడు తోంది. ఉచిత సర్జికల్ క్యాంపుకు అనుహ్య స్పందన వ చ్చింది. జిల్లాలో మొదటి సారిగా అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో 24 రకాల శస్త్ర చికిత్సలకు పూనుకోవడం ఈ ప్రాంత ప్రజలలో ఆనందం వ్యక్తమవుతున్నది. ప్ర ధానంగా కుటుంబ నియం త్రణ ఆపరేషన్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వ చ్చాయి.

బుధవారం 85 ఆపరేష న్లు చేసినట్లు డాక్టర్ మహే ష్ తెలిపారు. ఎమ్మెల్యే డా క్టర్ వంశీ కృష్ణ దగ్గరుండి ఆపరేషన్లు చేయడమే కాకుండా వా రి బాగోగుల గురించి ఆరా తీ స్తున్నారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రులకు పోయేవారి సంఖ్య బాగా తగ్గింది.

ఇక నుంచి అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో అన్నిరకాల వైద్యసేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు పోతోందని బుధవారం 'ఆంధ్రజ్యోతి'తో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పూర్తి స్థాయిలో వైద్యసిబ్బందిని నియమిస్తా మని తెలిపారు.



అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులు



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కాంగ్రెస్ నేత రాహుల్ జన్మదిన వేడుకలు

అచ్చంపేటటౌన్, జూన్ 19: కాంగ్రెస్ నేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జ రుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఎ మ్మెల్యే వంశీకృష్ణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారతదేశంలో పర్యటించి ప్రజా స్వామ్య విలువలను కాపాడుతూ ప్రజాసంరక్షణకు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కుంద మల్లిఖార్జున్, గౌరీశంకర్, రామనాథం పాల్గొన్నారు.

● తాడూరు: రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం తాడూరు మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వినో ద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్, నాయకు లు చిక్కొండ్ర మల్లేష్, చంటి, విష్ణు, రాములు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● కొల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు, ఎంపీ రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుక లు బుధవారం కొల్లాపూర్ పట్టణంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని శ్రీవాణి విద్యా నిలయంలో రాహుల్‌గాంధీ చిత్రపటం ముందు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను రంగినేని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారి విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు, స్వీట్లు పంచి పెట్టారు. న్యాయవాది మధుసూదన్‌రావు, వెంకటస్వామి, జమీర్‌ఖాన్, జుబేర్ ఖాన్, సత్యం, సునంద తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేస్తున్న జగదీశ్వరుడు

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి: ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘనంగా జరుపు కున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ నాయకులతో కలి సి రాహుల్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రా హుల్‌గాంధీ మార్గదర్శకంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలి పారు. అదేవిదంగా కల్వకుర్తి పట్టణంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పలువురికి పండ్లు పంపిణీ చేశారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు కశి రెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

● బిజినేపల్లి : రాహుల్‌గాంధీ జన్మదినం పురస్కరిం చుకొని మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. నాయకులు కత్తె ఈశ్వర్, అజీజ్ అహ్మద్, లవన్ సాగర్, కుశన్ సాగర్ తదితరులు ఉన్నారు.

● తిమ్మాజిపేట: మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యక ర్తలు కేక్ కట్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌బహదూర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి మాదవులు, జంగయ్య, రాఘవేందర్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



సర్టిఫికెట్లు అందజేస్తున్న అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ

అమ్రాబాద్, జూన్ 19: పదర మండల కేంద్రంలో రూర ల్ సోషల్ టెక్నికల్ వర్క్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు బుధవారం సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ పాల్గొన్నా రు. పదర గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ప్రవీణ్ కు మార్‌తో కలిసి వారికి సర్టిఫికెట్లను అందజేశారు. అంతకంటే ముందు పదర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో ఆమె పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న కేవీఎస్‌రెడ్డి

వంగూరు, జూన్ 19: రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమవుతుందని జడ్పీటీసీ సభ్యుడు కేవీ ఎస్‌రెడ్డి అన్నారు. బుధవారం వంగూరులో కల్యాణలక్ష్మి పథ కం ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆకాం క్షలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన పాలన సాగుతుం దన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంజూరైన దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రమేష్‌గౌడ్, డీటీ వెంకటరమణ, పండిత్‌రావు, జనార్దన్, వెంకటయ్యయాదవ్, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత గృహ విద్యుత్ దరఖాస్తుల సవరణ

అమ్రాబాద్, జూన్ 19: ప్రజా పాలనలో భాగంగా ఉచిత గృహ విద్యుత్ లబ్ధిదారుల దరఖాస్తుల సవరణ కార్యక్రమం బుధవారం అమ్రాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మోహన్‌లాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతంలో దరఖా స్తు చేసుకున్న లబ్ధిదారులు అప్డేట్ కాకుంటే రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, గ్యాస్ కనెక్షన్ నంబర్లు తీసుకువచ్చి అప్డేట్ చేయించుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండలంలోని 20 గ్రామ పంచాయతీల నుంచి మొదటి రాజు సుమారు 100 దరఖాస్తులను సవరణ చేసినట్లు ఎంపీడీవో మోహన్‌లాల్ బుధవారం అమ్రాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. ఈ ప్రక్రియ మరికొన్ని రోజుల పాటు కొనసాగుతుందని, ఉచిత గృహ విద్యుత్ దరఖాస్తును చేసుకున్న లబ్ధిదారులతో పాటు ప్రజా పాలన గ్రామసభల్లో దరఖాస్తు చేయని వారికి కూడా తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

రూ.3.30 లక్షల పలికిన కొబ్బరికాయల వేలం

బిజినేపల్లి, జూన్ 19 : మండలంలోని పాలెంలోని అలివే లు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరి కాయల విక్రయానికి వేలంలో వ్యాపారి కర్నాటి శ్రీహరి రూ.3,30,000లకు దక్కించుకున్నట్లు ఆలయ ఈవో సీహెచ్ రంగారావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ని ర్వహించిన వేలంలో కొబ్బరికాయల విక్రయంతో పాటు దేవా లయ భూమి కౌలును సోప్పరి బాలస్వామి అనే రైతు రూ.99 వేలకు వేలం పాటకు దక్కించుకున్నాడు. అలాగే కొబ్బరి చిప్పల సేకరణను మోహన్ అనే వ్యక్తి రూ.18 వేలకు వేలంలో పొందాడు. కల్యాణ మండపంలోని వసతి గదుల నిర్వహణకు ఎవరు ముందుకు రాలేదని అయన తెలిపారు. వేలంలో దక్కించుకున్న వారందరికీ ఏడాది కాలం పాటు హక్కు ఉంటుందన్నారు.

నులిపురుగుల మాత్రలు వేసుకోవాలి

కందనూలు, జూన్ 19: జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యం లో నులిపురుగులు నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని ఈ నెల 20 నుంచి 1-19సంవత్సరాల వయస్సు గల వా రికి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.సుధాకర్‌లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు శుభ్రత పాటించ కుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీ రంలో నులిపురుగులు, కొంకి పురులుగులు, ఎలికా పాములు తయారవుతాయని వాటి నివారణకు అల్బెండజోల్ మాత్ర వి శేషంగా పని చేస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2,08, 115 మందిని గుర్తించామని, జిల్లాలో 225,000 అల్బెండజోల్ మాత్రలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. వివిధ కారణాలతో మాత్రలు వేసుకోని వారికి తిరిగి ఈ నెల 27న నిర్వహించే అల్బెండజోల్ వేయిస్తామన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

తెలకపల్లి, జూన్ 19 : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని బొ ప్పల్లి, ఆలేరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఏఎన్ఎం నిరంజనమ్మ తె లిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటవ సంవ త్సరం వయస్సు నుంచి 19సంవత్సరాల వయసు లోపు వారి కి ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యాభ్యాస సమయంలో శుభ్రత పాటించకుండా కలుషిత ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలో నులిపురుగులు, కొంకి పురుగులు, ఎలికా పాములు తయారవుతాయని వాటి నివారణకు అల్బెండజోల్ మాత్ర విశేషంగా పని చేస్తుందన్నారు. శరీరంలో నులిపురుగులు ఉండడం వల్ల విద్యార్థి ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక, శారీరక పెరుగుదల, చురుకుదనం మందగిస్తాయని, పాఠశాలకు వెళ్లే హాజరు శాతం తగ్గుతాయని అన్నారు. విద్యార్థులకు ఈ నెల 20న హాజరు కాకుంటే 27న మాత్రలు అందజేస్తామని అన్నారు. ప్రతీ విద్యార్థి భోజనం చేసిన తర్వాతే మాత్రను స్వీకరించాలని సూచించారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరహరి, సత్యంప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, మణికంఠ, కవిత, రవి, బొప్పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సు నీల్, తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్, హిందీ ఉపాధ్యాయు డు శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు సునీత, సంతోష్ పాల్గొన్నారు.

● పెద్దకొత్తపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈనెల 20వ తేదీన 1-19 సంవత్సరాలలోపు పిల్లలు, విద్యార్థులకు నులిపురుగు మాత్రలు వేయాలని పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో జీవీ.శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నులిపురుగులపై అవగాహన కల్పించారు. మండలంలో 1-19 వయస్సు గల పిల్లలు, విద్యార్థులు 11వేల 435మంది ఉన్నారని ఆయన తెలిపారు.

ఈ నెల 20వ తేదీన ప్రతి ఒక్కరికి నులిపురుగు మాత్ర లు వేయాలని ఆయన సూచించారు. సూపర్‌వైజర్ బాలా జీసింగ్, ఎంపీహెచ్‌ఈవో దేవేందర్, హెచ్ఎంలు, ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.